


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

గురువారం 8 మే 2025 పేజీలు 8

## అనర్హులకు ఇందిరమ్మ ఇళ్లు ఎంపిక చేస్తే కఠిన చర్యలు

- రఘుపతి పేటలో ఇందిరమ్మ ఇళ్ల పరిశీలన.
- గ్రామాలలో త్రాగు నీటి కి ఇబ్బందులు లేకుండా సరఫరా చేయాలి.
- త్వరితగతిన ధాన్యం తరలించాలి.
- నాగర్ కర్నూలు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్.





**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** అనర్హులకు ఇందిరమ్మ ఇళ్లు ఎంపిక చేస్తే కఠిన చర్యలు తప్పవని, జిల్లాలో వేసవి కాలంలో త్రాగు నీరు ఇబ్బందులు రాకుండా అధికారులు సమన్వయం తో పని చేస్తూ సమృద్ధిగా త్రాగు నీటి సరఫరా చేయాలని నాగర్ కర్నూలు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, అధికారులను ఆదేశించారు. బుధవారం నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి మండలం రఘుపతి పేటలో ఇందిరమ్మ ఇళ్ల పరిశీలన, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని, లింగసానిపల్లి లో మంచినీటి సరఫరా పై మిషన్ భగీరథ సంపు హౌస్ ను క్షేత్రస్థాయిలో పరిశీలించిన జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, ముందుగా ఇందిరమ్మ గృహ లబ్ధిదారులతో స్వయంగా కలెక్టర్ మాట్లాడారు నిరుపేదలకు మాత్రమే ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసేలా పటిష్ట ప్రణాళిక ద్వారా ముందుకు పోతున్నామన్నారు. ఇందిరమ్మ ఇళ్లకు ప్రభుత్వం ఉచితంగా ఇసుకను అందజేస్తుందని, సిమెంటు ధర మార్కెట్ కనుగుణంగా అందించాలని, ఎవరైనా అధిక ధరలకు అమ్మిన, ఇంటిని నిర్మించే మేస్త్రీలు అధికంగా డబ్బులు అడిగిన స్థానిక అధికారులు వారితో మాట్లాడాలని లేనియెడల కఠినచర్యలు తీసుకోవాలని సూచించారు. వేసవికాలంలో మిషన్ భగీరథ త్రాగునీటి సరఫరాపై గ్రామస్తులతో కలెక్టర్ మాట్లాడారు. వేసవికాలంలో త్రాగునీటి సరఫరా సక్రమంగా జరిగేందుకు మిషన్ భగీరథ అధికారులు మండల పరిషత్ జిల్లా పరిషత్ పంచాయతీ



అధికారులు సమన్వయంతో పని చేసి త్రాగునీటి ఇబ్బందులు రాకుండా చూడాలని అన్నారు. త్రాగు నీటి సరఫరా కోసం సమృద్ధిగా నీరు అందుబాటులో ఉన్నందున మిషన్ భగీరథ ద్వారానే ఇంటింటికి త్రాగునీరు సరఫరా చేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. మిషన్ భగీరథలో అందుబాటులో ఉన్న అసిస్టెంట్ ఇంజనీర్లు, ఇతర సాంకేతిక సిబ్బంది షిఫ్టుల వారిగా 24 గంటలు పని చేస్తూ డిమాండ్ మేరకు అవసరమైన నీరు గ్రామీణ ప్రాంతాలకు చేరే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. గ్రామాలలో ప్రతి ఇంటికి ప్రణాళిక బద్ధంగా నీటి సరఫరా చేయాలని , నీటి సరఫరా లో ఎదురయ్యే చిన్న చిన్న ఇబ్బందులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ పరిష్కరించాలని అన్నారు. రఘుపతి పేట గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. ధాన్యాన్ని, రేజిస్టర్లు పరిశీలించి, నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. త్వరితగతిన కొనుగోలు చేసిన ధాన్యాన్ని మిల్లులకు తరలించాలని లారీల కొరత లేకుండా చూసుకోవాలని ఆదేశించారు. తేమ శాతం రాగానే కొనుగోలు చేసి లారీల ద్వారా మిల్లులకు తరలించాలని అధికారులను ఆదేశించారు. రైస్ మిల్లర్లు ధాన్యాన్ని త్వరగా దించుకోవాలని, ఎలాంటి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ధాన్యం కొనుగోలు సమర్థ నిర్వహణకు తగు సూచనలు సలహాలు అందించారు. కలెక్టర్ వెంట కల్వకుర్తి ఆర్డీవో శ్రీనివాసులు, ఎంపీడీవో వెంకట్ రాములు, హౌసింగ్ అధికారులు తదితరులు ఉన్నారు.

## తాగునీటి సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలి

- జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి




**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్:** వేసవి లో త్రాగునీటి సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశించారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో మండల ప్రత్యేక అధికారులు ఎం.పి.డి.ఓ లు, ఎం.పి.ఓ లు, మిషన్ భగీరథ ఇంజినీరింగ్ అధికారులతో మండలాల వారీగా త్రాగు నీటి సరఫరా పై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వేసవిలో త్రాగు నీటి సరఫరా లో ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని, ఎక్కడైనా పైపు లైన్ లీకేజీలు, పైప్ లైన్ డ్యామేజ్ లను గుర్తించి వెంటనే రిపేర్ లు చేయాలని, ఆదేశించారు. సి.సి.కుంట మండలం లో 13 హ్యాబి టేషన్ లలో వనపర్తి జిల్లా రామన పాడు %ష్జూ% ద్వారా లీకేజి,తదితర కారణంగా గ్రిడ్ వాటర్ తక్కువగా వస్తుందని కలెక్టర్ దృష్టికి రాగా,త్రాగు నీటి సరఫరా మెరుగు పరచాలని మిషన్ భగీరథ గ్రిడ్ అధికారులను ఆదేశించారు. అడ్డాకుల మండలం లో బలీద్ పల్లి,కన్న నూర్ గ్రామం లో వనపర్తి %ష్జూ% ద్వారా సరిపడా త్రాగు నీరు సరఫరా కావడం లేదని తెలుపగా మే 15 లోగా త్రాగు నీటి సరఫరా మెరుగు పరచాలని అన్నారు. మిషన్ భగీరథ వాటర్ ఓవర్ హెడ్ ట్యాంకు లు గేట్ వాల్స్, పాత మోటార్ ఏమైనా రిపేర్లు వుంటే చేయాలని అన్నారు. ప్రతి ఇంటికి నీటి కొరత లేకుండా నీరు అందేలా చూడాలని, మోటార్లు మరమ్మతు లు ఉన్న చోట నీటి కొరత లేకుండా ట్యాంకర్లు, బోర్వెల్, బావులు వంటివి ఏర్పాట్లు చేయాలని, డిమాండ్ కంటే తక్కువ సప్లై ఉంటే తగిన సప్లై చేయాలని, మే 15వ తేది లోగా ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు లేకుండా రిపేర్లు వంటివి చేయాలని. ఏమైనా ప్రతిపాదనలు వుంటే పంపించాలని వెంటనే మంజూరు చేస్తామని తెలిపారు. స్పెషల్ ఆఫీసర్లు వారి రోజు వారి డ్యూటీతో పాటు ఎక్కడ త్రాగునీరు ఇబ్బంది లేకుండా చూసుకోవాలని. వేసవిలో ప్రజలకు త్రాగునీరు అందించడంలో ఎలాంటి సమస్య లేకుండా చూడాలని అన్నారు. ఈ సమావేశం లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, మిషన్ భగీరథ ఎస్. ఈ.జగన్మోహన్, జిల్లా పరిషత్ సీఈవో వెంకట్ రెడ్డి, డి.పి.ఓ పార్థ సారథి, డి.ఆర్.డి.ఓ నర్సింహులు, మిషన్ భగీరథ గ్రిడ్ ఇన్చార్జి ఈ ఈ శ్రీనివాస్, ఇంట్రా ఈ.ఈ పుల్లా రావు, ఎం.ఎస్. ఓ లు ఎంపిడిఓ లు, ఎం.పి.ఓ. లు, ఎ.ఈ.లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆస్పిరేషనల్ బ్లాక్స్ కార్యాచరణ ప్రణాళిక/ప్రాజెక్ట్ ప్రతిపాదనను రూపొందించాలి

- జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్




**నారాయణ పేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** జిల్లాలోని ఆస్పిరేషనల్ బ్లాక్స్ (నర్వ మండలం) కార్యాచరణ ప్రణాళిక/ప్రాజెక్ట్ ప్రతిపాదనను రూపొందించాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం జిల్లా కలెక్టరేట్ లోని వీసీ హాల్ లో నర్వ మండలం ఆస్పిరేషన్ బ్లాక్ డీ పీ ఆర్ (డీటెయిల్ ప్రాజెక్ట్ రిపోర్ట్)పై కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..

నర్వ బ్లాక్‌లో ఆరోగ్యం, పోషకాహారం, విద్య, వ్యవసాయం, ప్రాథమిక మౌలిక సదుపాయాలు మరియు సామాజిక అభివృద్ధి రంగాలలో కీలకమైన ఆస్పిరేషనల్ బ్లాక్ ప్రోగ్రామ్ సూచికల ప్రకారం వంద శాతం సంతృప్తిని సాధించడం లక్ష్యంగా ముందుకు సాగాలన్నారు. సమాజ శ్రేయస్సు కోసం ఈ కీలకమైన రంగాల సమగ్ర కవరేజ్ మరియు మెరుగుదలను నిర్ధారించడం లక్ష్యంగా కేంద్రీకృత ప్రయత్నం చేయాలన్నారు. ఆస్పిరేషనల్ బ్లాక్స్ ప్రోగ్రామ్ కింద, నీతి ఆయోగ్ కేపీఐలపై బ్లాక్‌ల పురోగతిని పర్యవేక్షిస్తుందని, అలాగే ఛాలెంజ్ పద్ధతి ద్వారా ర్యాంకులు పొందిన బ్లాక్‌లకు పనితీరు ఆధారిత అవార్డులను అందిస్తుందన్నారు. ఏప్రిల్, 2025 నెలలో నీతి ఆయోగ్ కేపీఐ పనితీరు ఆధారంగా సెప్టెంబర్-డిసెంబర్, 2024 క్వార్టర్ డెల్టా ర్యాంకింగ్‌ను విడుదల చేసిందని, సెప్టెంబర్-డిసెంబర్, 2024 క్వార్టర్ డెల్టా ర్యాంకింగ్‌లో నర్వ బ్లాక్ జాతీయ స్థాయిలో 3వ ర్యాంక్‌ను పొందడం మన మంచి పనితీరుకు నిదర్శనం అన్నారు. డెల్టా ర్యాంకింగ్ ఆధారంగా నీతి ఆయోగ్ అభివృద్ధి పనుల కోసం నర్వ బ్లాక్‌కు రూ.1.5 కోట్లు మంజూరు చేసిందని, పథకం మార్గదర్శకాల ప్రకారం, జిల్లా కేటాయించిన నిధుల కోసం రాష్ట్ర నోడల్ అధికారితో సంప్రదించి కార్యాచరణ ప్రణాళిక/ప్రాజెక్ట్ ప్రతిపాదనను రూపొందించాలని ఆమె పునరుద్ధరించారు. ఆస్పిరేషనల్ బ్లాక్స్ ప్రోగ్రామ్ కోసం ఏర్పాటు చేయబడిన కార్యదర్శుల సాధికార కమిటీ తుది ఆమోదం కోసం దానిని నీతి ఆయోగ్‌కు పంపాల్సి ఉంటుందని, ఆరోగ్యం, పోషకాహారం, విద్య, వ్యవసాయం, ప్రాథమిక మౌలిక సదుపాయాలు మరియు సామాజిక అభివృద్ధి అనే ఐదు రంగాలలో దేనిలోనైనా ఈ ప్రాజెక్టును రూపొందించవచ్చని ఆమె తెలిపారు. కాగా ఇదే అంశమై కార్య ప్రణాళిక/ప్రాజెక్ట్ ప్రతిపాదన తయారీ కోసం కలెక్టర్ సిక్తా పట్నాయక్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సంచిత్ గ్యాంగ్ వార్ తో కలిసి జిల్లా అధికారులు, నర్వ మండల అధికారులతో గంటపాటు బ్లాక్‌లోని ప్రధాన సవాళ్లు అవసరాలను చర్చించారు. ఈ ప్రాజెక్టు ప్రతిపాదనను ఈ నెల 25 వరకు సిద్ధం చేసి, నీతి ఆయోగ్‌కు సమర్పించాల్సి ఉంటుందని, అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేసి గురువారం సాయంత్రం వరకు తనకు పంపించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో డిఆర్డిఓ మొగులప్ప, జిల్లా వ్యవసాయ అధికారి జాన్ సుధాకర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మోహన్, డాక్టర్ శైలజా,వైద్య శాఖ డీ పి వో బిక్షపతి, జిల్లా పశువైద్య అధికారి, నర్వ ఎంపీడీవో శ్రీనివాస్, ఏవో అఖిల, సిడిపిఓ, మిషన్ భగీరథ, భూగర్భ జల వనరుల శాఖ ఏ ఈ లు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీఐ ఫోరమ్ మదనాపురం మండలం అధ్యక్షులు గా కావలి అశోక్ కుమార్ ఎన్నిక

**- నియామక ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్ర అధ్యక్షులు బత్తుల గణేష్**



**మదనాపురం మేజర్ న్యూస్ :** సమాచార హక్కు చట్టం ఆక్టీవిస్ట్స్ ఫోరమ్ మదనాపురం మండలం అధ్యక్షులుగా అజ్జకొల్లు గ్రామానికి చెందిన కావలి అశోక్ కుమార్ నియమితులయ్యారు.ఈ మేరకు వనపర్తి జిల్లా అధ్యక్షులు జి. రవికుమార్ అధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షులు బత్తుల గణేష్ నియామక ఉత్తర్వులు జారీ చేశారు.ఈ సందర్భంగా నూతనంగా నియమితులైయినా అశోక్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ అధికారులను సమన్వయం చేసుకుంటూ జిల్లాలో సమాచార హక్కు చట్టం పకడ్బందీగా అమలుకు కృషి చేస్తానని,ఆర్టీఐ పై అవగాహన కార్యక్రమాలు చేపడతానని,సంఘం బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు.సహ చట్టం విషయంలో ప్రజలకు అందుబాటులో ఉంటానని తెలిపారు.సహ చట్టం ద్వారానే ప్రభుత్వ కార్యాలయాల్లో పారదర్శకత,జవాబుదారితనం సాధ్యమన్నారు.తన పైన ఉన్న నమ్మకంతో తనకు బాధ్యతను అప్పగించిన రాష్ట్ర అధ్యక్షులు మరియు జిల్లా కమిటీకి కృతజ్ఞతలు తెలిపారు.

### జిల్లా అథ్లెటిక్స్ పోటీల్లో నర్వ మండల విద్యార్థుల ప్రతిభ......

### యం అధ్య, హర్షిత్, గౌతమ్ లకు మొదటి బహుమతులు అందజేత....



**నర్వ మేజర్ న్యూస్ :** వరల్డ్ కిడ్స్ అథ్లెటిక్స్ దినోత్సవం సందర్భంగా జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో బుధవారం నారాయణపేట జిల్లా కేంద్రంలో నిర్వహించిన ఆటల పోటీలలో నర్వ మండలం రాయికోడు గ్రామానికి చెందిన యం.ఆద్య మరియు యం.హర్షిత్ గౌతమ్ లు విజయం సాధించారు.4 నుండి 7 ఏడు సంవత్సరాల విభాగంలో నిర్వహించిన లెమన్ అండ్ స్పూన్ రేస్ గేమ్ లో యం. ఆద్య గెలుపొంది మొదటి బహుమతి సాధించగా,అదే విభాగంలో హర్డిల్ రేస్ గేమ్ లో యం.హర్షిత్ గౌతమ్ గెలుపొంది మొదటి బహుమతి సాధించడం జరిగింది.ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో నిర్వాహకులు మాట్లాడుతూ చిన్నప్పటి నుంచే పిల్లల్లో ఆటల పట్ల ఆసక్తిని పెంచి భవిష్యత్తులో వారి అథ్లెటిక్ నైపుణ్యాలను పెంపొందించుకొని క్రీడల్లో రాణించే విధంగా ప్రోత్సాహం అందించడం కోసం వరల్డ్ కిడ్స్ అథ్లెటిక్స్ డే ను నిర్వహిస్తారని తెలియజేశారు.ఈ సందర్భంగా నిర్వహించిన ఆట పోటీల్లో పాల్గొని గెలుపొందిన చిన్నారులను అభినందించి వారికి మెడల్స్ అందజేయడం జరిగింది.

### శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి జయంతి మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న అధ్యక్షులు ఆలూరు బిలకంటి రాము



**గద్వాల మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో జయంతి మహోత్సవ ఉత్సవాల సందర్భంగా అధ్యక్షులు ఆలూరు బిలకంటి రాము ఉత్సవమూర్తులను పురవీధుల్లో ఊరేగింపుగా రాజ వీధిలోగల శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంకి తీసుక రావడం జరిగింది. అధ్యక్షులు ఆలూరు బిలకంటి రాము ప్రధాన కార్యదర్శి నరహరి.శ్రీనివాసులు మాజీ కౌన్సిలర్, పంచామృత అభిషేక కార్యక్రమంలో పాల్గొని అనంతరం పట్టణ ఆర్యవైశ్య సంగం అధ్యక్షులు మరియు దేవాలయ చైర్మన్ అయినటువంటి ఆలూరు బిలకంటి.రాము చే పథకావిష్కరణ (ధ్వజారోహణ) ఆవిష్కరించి. గద్వాల ఆర్యవైశ్యులు క్షీరాభిషేకం కార్యక్రమంలో పాల్గొన్నారు తదనంతరం కన్యలకు కన్యక పూజ చేయడం జరిగింది తదుపరి ఈ కార్యక్రమంలో అన్ని ఆర్యవైశ్య సంఘాల అధ్యక్షులు కార్యవర్గ సభ్యులు గద్వాల ఆర్యవైశ్యులు మహిళలు పాల్గొన్నారు.

## పోలీస్ జాగిలంతో ఆకస్మిక తనిఖీలు



**మక్తల్ మేజర్ న్యూస్ :** జిల్లా యస్ పి యోగేష్ గౌతమ్ ఐపియస్ బుధవారం పట్టణ కేంద్రంలో నార్కోటిక్స్ స్నైపర్ పోలీసు జాగిలంతో పలు ప్రదేశాలలో ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించడం జరిగిందని డీఎస్పీ ఎన్ లింగయ్య తెలిపారు. గంజాయి మత్తు పదార్థాల నిర్మూలన గురించి, అక్రమ రవాణా జరగకుండ మక్తల్ పట్టణంలో పకడ్బంద ముఖ్యంగా కిరాణా షాపులలో,అనుమానంగా ఉన్న పంట పొలాల్లో, పన్ షాప్ లలో తనిఖీలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ప్రజలు, ఎవరైనా గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలు వినియోగిస్తున్న లేదా రవాణా చేసిన, సరఫరా చేసిన వెంటనే డయల్ 100 కు కాల్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుతది అని డిఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ సి బలరాం, నార్కోటిక్స్ స్నైపర్ డాగ్ విక్కి, డాగ్ హ్యాండ్లర్ నరేందర్ పాల్గొన్నారు.

# పట్టణ కేంద్రంలోనే విశిష్టత రైతు గుర్తింపు కార్డు ఇవ్వాలి..!!

**- ఫార్మర్ ఐడి కార్డ్ వ్యవసాయ అధికారులకు భారతీయ కిసాన్ సంఘ్ విన్నపం....**



**నారాయణపేట టౌన్ మెజర్ న్యూస్:** పట్టణ కేంద్రంలోనే రైతులకు విశిష్ట గుర్తింపు కార్డు. రైతుకు ఐడి కార్డ్ ఇవ్వాలని రైతు సంఘం నాయకులు డిమాండ్ చేశారు. రైతు పేరు నమోదు చేసుకోవాలంటే ఆరు కిలోమీటర్ల దూరంలో మరుమూల ప్రాంతంలో ఉన్న సింగారం గ్రామ రైతు వేదిక పోవాల్సిందే లేదంటే కేంద్ర ప్రభుత్వం నేల కోల్పోయిన రైతులు పథకం కోల్పోవాల్సిందే కేంద్ర ప్రభుత్వం పథకాలు కావాలంటే తప్పకుండా రైతుకు ఈ కార్డు కావాల్సిందే లేదంటే పథకాలు కోల్పోల్సిందే అన్నారు. సింగారం గ్రామంలో వెలిసిన రైతు వేదిక పట్టణానికి వర్తిస్తుంది కానీ ఆరు కిలోమీటర్ల దూరంలో ఒక గుట్ట మీద ఉంది అక్కడికి పోవాలన్నా రైతుకు 200 లేక 300 రూపాయల ఖర్చు అవుతుంది పట్టణం లో 24 వార్డులు ఉన్న ఎంతో విస్తీర్ణగలిగిన వ్యవసాయ భూములు ఉన్న రైతులు అధిక సంఖ్యలో ఇక్కడ ఉంటారు నారాయణపేట పళ్ళబురుజు శివారు నందు ఎంతో భూమి ఉన్న ప్రభుత్వం రైతు వేదిక నిర్మించలేకపోయినందున ప్రభుత్వ వ్యవసాయానికి సంబంధించిన అధికారులు రైతుల కొరకు ఏవన్నా అవగాహన సదస్సులు నిర్వహించాలన్న గత కొన్ని సంవత్సరాల నుండి పళ్ళ హనుమాన్ మందిర్ దగ్గర నిర్వహించేవారు కానీ ఈ ప్రాంతంలో రైతులు ఎన్నోమార్లు సింగారం గ్రామ రైతు వేదిక దగ్గర కార్యక్రమాలు నిర్వహించిన కూడా ఏ ఒక్క రైతు అక్కడకి పోలేదు అని అన్నారు. రైతులలో వికలాంగులు వృద్ధులు మహిళలు ఉన్నందున వెళ్ళాడని ఇబ్బంది ఇబ్బంది పడుతున్నామని పేర్కొన్నారు గతంలో ఎమ్మెల్యే జిల్లా కలెక్టర్ అధికారుల కు పలుమార్లు వారి దృష్టికి తీసుకుని వెళ్లడం జరిగింది అన్నారు. జిల్లా అధికారులు వివిధ పార్టీ నాయకులు ఏవన్నా సమావేశాలు కార్యక్రమాలు నిర్వహించాలన్న ప్రైవేటు ఫంక్షన్ హాలు కు కిరాయి కట్టవలసిందే అదే పట్టణం లో రైతు వేదిక నిర్మించినట్లయితే అందరికి ఉపయోగ పడుతుంది. రైతులకు ముఖ్యమైన కూడలిలో రైతు వేదిక నిర్మించి ఇవ్వాలని భారతీయ కిసాన్ సాంగ్ డిమాండ్ చేస్తున్నదన్నారు. ఇట్టి కార్యక్రమంలో రాష్ట్ర జోనల్ కార్యదర్శి వెంకోబ. జిల్లా ఉపాధ్యక్షుడు శాసమోల బాలప్ప జిల్లా కార్యదర్శి అనంతరెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు పటేల్ రంగారెడ్డి జిల్లా సహ కార్యదర్శి ప్రభు విస్కీ నగర అధ్యక్షుడు ఆకుల వెంకటప్ప ఉపాధ్యక్షుడు తంగు విశ్వనాథ్ నగర కార్యదర్శి అంజన్న యాదవ్ ఉపాధ్యక్షుడు గొడుగు లక్ష్మీనారాయణ నగర మాజీ కార్యదర్శి జెంగిడి శీను తదితరులు పాల్గొన్నారు.

# ఆహార నాణ్యత పై నిఘా ఏది?



**- ఫుడ్ సేఫ్టీ అధికారుల పర్యవేక్షణ కరువు...**

**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** హెూటల్‌కు వెళ్తున్నారా.. కిచెన్‌ను పరిశీలించండి పాచి, పురుగులు పట్టిన ఆహారాన్నే.. వేడిచేసి వడ్డిస్తున్న వైనం ఎక్స్‌పైర్ ఐపోయిన సామగ్రి వినియోగం చెత్తా చెదారం, బొద్దింకలు, ఈగలు, బల్లులతో కిచెన్లు దర్శనం ఇస్తాయి కిచెన్‌లను కష్టమర్లు పరిశీలించే విధానం తప్పనిసరి చేయాలి నోరూరించే వంటకాలతో మెరిపించే అలంకరణలతో ఆహార ప్రియులను తియ్యగా మోసం చేసిన హెూటల్స్ చాలనే ఉన్నాయి ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్నాయి. గతంలో కొన్ని హెూటల్ లో నాణ్యతలేని ఆహారం వెలుగులోకి వచ్చిన విషయలు తెలిసిందే. ఇప్పటికీ అధికారులు దాడులు పలు హెూటళ్లలో దబాలలో ముమ్మరం చేయాలి. పిల్లలతో కలిసి బయటకు వెళ్లి సందర్శన ప్రాంతాలను వీక్షించి లంచ్, డిన్నర్‌లు ఇష్టమైన రెస్టారెంట్‌లో తినేసి ఇంటికి వెళ్తుంటారు. హెూటల్ దాబా లలో కిచెన్‌లోకి నో ఎంట్రీ ఉంటుంది సాధారణంగా హెూటల్స్, రెస్టారెంట్స్‌లో కిచెన్‌లను పరిశీలిస్తే మనం అక్కడ తినొచ్చా? లేదా? అనేది అర్థమైపోతుంది. కానీ కిచెన్‌లోకి అనుమతి ఉండదు. కిచెన్ కనిపించకుండా నిర్వాహకులు జాగ్రత్తలు తీసుకుంటారు. గడువు ముగిసిన మసాలాలు, కుళ్లిన కోడిగుడ్లు, దుర్వాసన వెదజల్లే మాంసం, గడువు ముగిసిన పన్నీరు ఇలా సర్వం కల్తీతోనే వంటకాలను తయారు చేస్తున్నారు. ఏమాత్రం నాణ్యత లేని ప్రమాణాలు సూచిస్తున్నాయి. బార్ అండ్ రెస్టారెంట్స్, సిట్టింగ్ వైన్స్‌లో కిచెన్‌లను ఏర్పాటు చేసి మందుబాబులకు వంటకాలు అందుబాటులో ఉంచుతున్నారు. అక్కడ వినియోగించే ఫుడ్‌లో కుళ్లిన ఉల్లిగడ్డలు, మసాలాలు, మాంసం, కోడిగుడ్లు తదితర వాటితో ఘుమఘుమలాడించేల వంటకాలను సర్వ్ చేస్తున్నారు. మందుబాబులంతా మద్యం తాగడంలోని బిజీగా మారుతుండటంతో వాళ్లకు ఎలాంటి ఫుడ్ సర్వ్ చేస్తున్నారో కూడా తెలియడం లేదని అధికారులు చెబుతున్నారు. ఇటీవల కొన్ని బార్స్ అండ్ రెస్టారెంట్స్‌లో ఓవైపు మద్యం, మరోవైపు కుళ్లిన ఆహారంతో మందుబాబుల ఆరోగ్యం గుల్ల అవ్వడం ఖాయమని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. చాలా వరకు బార్‌లలో ఇలాంటి దుస్థితే ఉన్నదని చెబుతున్నారు. సాధ్యమైనంత వరకు అవుట్‌సైడ్ ఫుడ్ తినకపోవడమే శ్రేయస్కరమని చెప్పవచ్చు ఫుడ్ సేఫ్టీ అధికారులు నిరంతరం హెూటల్ దాబాలపైన పర్యవేక్షణ కొనసాగిస్తూ ఉండాలని ప్రజలు కోరుతున్నారు.

# చెక్‌పోస్ట్ దగ్గర అప్రమత్తంగా ఉండాలి

**- డీఎస్పీ నల్లపు లింగయ్య**




**నారాయణపేట జిల్లా ప్రతి నిధి మేజర్ న్యూస్ :** రబీ సీజన్లో నారాయణపేట జిల్లా లోకి పొరుగు రాష్ట్రం నుండి అక్రమంగా వరి ధాన్యం రాకుండా ఉండేందుకు నారాయణపేట జిల్లా పరిధిలో మొత్తం ఆరు చెక్‌పోస్టులు ఏర్పాటు చేయడం జరిగిందని చెక్‌పోస్ట్ దగ్గర పకడ్బందీగా తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని డీఎస్పీ లింగయ్య తెలిపారు బుధవారం సాయంత్రం నారాయణపేట జలాల్పూర్ చెక్‌పోస్ట్ ను ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. వాహనాలు తనిఖీ చేయు విధానాన్ని మరియు రిజిస్టర్ ను తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ గారు గారు మాట్లాడుతూ... చెక్ పోస్ట్ ల దగ్గర విధులు నిర్వర్తించే పోలీసు, రెవెన్యూ అధికారులు అప్రమత్తంగా ఉండి కర్ణాటక రాష్ట్రం నుండి జిల్లాలోకి వరి ధాన్యం రాకుండా చూడాలని ప్రతి వాహనానీ తనిఖీ చేస్తూ వాహనాల నెంబర్లను రిజిస్టర్ లో నమోదు చేయాలని తెలిపారు. వరి ధాన్యం వాహనాలు వస్తే రెవెన్యూ అధికారులకు అప్పగించాలని లేదా వాహనాలను తిప్పి పంపియాలని సూచించారు. చెక్‌పోస్ట్ దగ్గర అప్రమత్తంగా ఉండి వచ్చి పోయే వాహనాలను జాగ్రత్తగా గమనిస్తూ వాహనాలను తనిఖీ నిర్వహించాలని సూచించారు. చెక్ పోస్ట్ దగ్గర అప్రమత్తంగా ఉంటూ వేసవికాలంలో ఎండలు బాగా ఉన్నందున ఎండల నుండి జాగ్రత్తలు తీసుకోవాలని తరచుగా నీళ్లు ఎక్కువగా తీసుకోవాలని సూచించారు. చెక్ పోస్ట్ దగ్గర ఏమైనా సమస్యలు ఉన్నాయని అడిగి తెలుసుకుని లోకల్ పోలీసు అధికారులకు భద్రతాపరమైన సూచనలు ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో పోలీసు, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

## ఉగ్రస్థావరాలపై భారత ఆర్మీ దాడిని స్వాగతిస్తున్నాం ...

**- ఆపరేషన్ సింధూర్ విషయంలో ప్రతి ఒక్కరూ మద్దతు పలకాలి...**

**- ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి...**



**మక్తల్ మేజర్ న్యూస్ :** పహల్గాం ఉగ్ర దాడికి నిరసనగా బుధవారం తెల్లవారుజామున భారత ఆర్మీ చేపట్టిన ఆపరేషన్ సింధూర్ లో భాగంగా పాకిస్తాన్ తో పాటు పిఓకే లోని 9 ఉగ్ర స్థావరాలపై భారత వాయిసేన దళాలు దాడి చేసి ఉగ్రస్తావరాలను ధ్వంసం చేసి ఉగ్రమూకలను తుద ముట్టించడాన్ని స్వాగతిస్తున్నామని మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ఓ ప్రకటనలో తెలియజేశారు.ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్నా దానిని అంతం చేయాల్సిందేనని, ఉగ్రవాద నిర్మూలనలో భారత ప్రభుత్వానికి వంద శాతం మద్దతు పలుకుతున్నామని స్పష్టం చేశారు. ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ఆదేశాల మేరకు మక్తల్ కాంగ్రెస్ నాయకులు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి అంబేద్కర్ చౌక్ వరకు జాతీయ జెండాను చేత పట్టుకొని ర్యాలీ తీశారు. అనంతరం అంబేద్కర్ చౌక్ లో భారత రక్షణ దళాలు ఉగ్రవాద స్థావరాలపై దాడి చేసి, వాటిని అంతం చేయడాన్ని స్వాగతిస్తూ... బాణసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా భారత సైనికులకు అనుకూలంగా జై జవాన్ జై భారత్ అంటూ నినాదాలు చేస్తూ సంబరాలు చేసుకున్నారు. ఉగ్రవాదాన్ని పూర్తిస్థాయిలో అంతం చేసేంతవరకు దీన్ని కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఇంటర్వ్యూలు



**ఉప్పునుంతల మేజర్ న్యూస్:** రాజీవ్ వికాసం పథకానికి దరఖాస్తు చేసుకున్న మైనార్టీ అభ్యర్థులకు ఎంపీడీవో కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహించినట్లు ఎంపీడీవో మోహన్ లాల్ తెలిపారు. అభ్యర్థులు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్న యూనిట్లను పరిశీలించి విద్యార్హత ఒరిజినల్ పత్రాలను పరిశీలించడం జరిగిందని పేర్కొన్నారు. నెల 8వ తారీఖు నాడు ఎస్సీలకు, 12వ తేదీ బీసీలకు, 13 తారీకు ఎస్టిలకు ఇంటర్వ్యూలు ఉంటాయని అభ్యర్థులు గమనించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్బిఐ బ్యాంక్, యూనియన్ బ్యాంక్, తెలంగాణ గ్రామీణ బ్యాంకు మేనేజర్లు పాల్గొన్నారు.

## ఈనెల 13న రాజీవ్ యువ వికాసం ఇంటర్వ్యూలు



**నాగర్ కర్నూల్, మేజర్ న్యూస్:** రాజీవ్ యువ వికాసానికి దరఖాస్తులు చేసుకున్న అభ్యర్థులకు ఈనెల 13వ తేదీన మంగళవారం రోజున ఉదయం 10.30 గంటలకు నాగర్ కర్నూల్ పురపాలక సంఘ కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు మునిసిపల్ కమిషనర్ నరేష్ బాబు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు ఇంటర్వ్యూలకు వచ్చేప్పుడు ఆధార్ కార్డు, ఆదాయ సర్టిఫికెట్, కుల ధ్రువీకరణ సర్టిఫికెట్, రేషన్ కార్డు, విద్యార్హత సర్టిఫికెట్లు, బ్యాంకు పాస్ బుక్ తో పాటు మీ సేవలో దరఖాస్తు చేసుకున్న రిసిప్ట్ లను తీసుకు రావాలని తెలిపారు.

## స్త్రీనిధి కి ఐ ఏ ఎస్ ను కేటాయించాలి

**ప్రభుత్వానికి సూచించాలని రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య కి వినతి పత్రం**

**నాగర్ కర్నూల్,మేజర్ న్యూస్:** స్త్రీనిధి లో బలహీన వర్గాల ఉద్యోగుల హక్కులకై చేస్తున్న పోరాటం లో మద్దతు కోరుతూ స్త్రీనిది ఉద్యోగుల సంఘం ప్రతినిధులు బుధవారం బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు , రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య కి వినతిపత్రం ఇచ్చారు. ప్రభుత్వం రిటైర్డ్ ఉద్యోగులను తొలిగించినట్టే తొలిగించి వారిలో చాలా మంది నీ తిరిగి నియమిస్తున్నారని, స్త్రీనిది సమాఖ్య లో బలహీన వర్గాల ఉద్యోగుల హక్కుల ను కాలరాస్తున్న మేనేజింగ్ డైరెక్టర్ విద్యాసాగర్ రెడ్డి పైరవీల తో తిరిగి రెన్యువల్ తెచ్చుకున్నారని, అంతేకాకుండా తొలగించబడిన మిగతా రిటైర్డ్ డిజియం లను తిరిగి తెచ్చేందుకు ప్రయత్నిస్తున్నారని ఆయన రెన్యువల్ రద్దు చెయ్యాలని ప్రభుత్వానికి సూచించాలని వారు ఆర్.కృష్ణయ్య ను కోరారు. రిటైర్డ్ ఉద్యోగి మేనేజింగ్ డైరెక్టర్ గా ఉండటం వల్ల సంస్థ లక్ష్యాలు చేరుకోలేకపోతుందని ,నానాటికి బకాయిలు పెరుగుతున్నాయని ,అదే విధంగా అర్హత లేని వారిని మానవ వనరుల విభాగం లో నియమించడం వల్ల వారి చర్యల కారణం గా ఎందరో ఉద్యోగులు సంస్థను వీడారని 5000కోట్ల స్త్రీనిధి సంస్థ కి ఐఏఎస్ అధికారిని మేనేజింగ్ డైరెక్టర్ గా నియమించాలని కోరారు .వినతి పత్రం సమర్పించిన వారిలో ఉపాధ్యక్షుడు నాగపూర్ రాము, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## వరి కొనుగోలు కేంద్రాలను సందర్శించిన ఎమ్మార్వో



**ఉప్పునుంతల మేజర్ న్యూస్:** ఉప్పునుంతల మండల పరిధిలోని ఐకెపి వరి కొనుగోలు కేంద్రం మరియు పిఎసిఎస్ కొనుగోలు కేంద్రం కొరటికల్లు గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలను ఎమ్మార్వో ప్రమీల గారు సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో గారు మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని ఐకెపి మరియు పిఎసిఎస్ సిబ్బందిని ఆదేశించారు.

## ఎండిపోయిన చెట్టుతో పొంచి ఉన్న ప్రమాదం



**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట నుండి వనపర్తి వెళ్లే ఆర్ అండ్ బి రోడ్డు ప్రైవేటుఫంక్షన్ హాల్ సమీపంలో ఎండిపోయిన చెట్టుతో ప్రమాదం ఉన్నదని పలువురు అంటున్నారు ప్రతిరోజు ఈ రోడ్డుపైన వందలాది వాహనాలు తిరుగుతుంటాయి ఈదురుగాళ్లకు ఎప్పుడు ఏ ప్రమాదం సంభవిస్తాదో అర్థం కావడం లేదని వాహన చోదకులు అంటున్నారు అకాల వర్షం ఈదురుగాళ్లకు కింద పడిందంటే ప్రమాదం తప్పదని ఒక సైడేమో ఆర్ అండ్ బి రోడ్డు మరొక సైడు విద్యుత్ వైర్లు ఉన్నాయని ఎటుపడిన ప్రమాదం కచ్చితంగా జరుగుతుందని పలువురు వ్యాపోతున్నారు ప్రమాదం జరగకముందుకే అధికారులు స్పందించి ఎండిపోయిన చెట్టును తొలగించాలని కోరుతున్నారు ప్రతిరోజు గోపాలపేట వనపర్తికి అధికారులు తిరుగుతూనే ఉంటారు ఎండిపోయిన చెట్టును చూస్తూనే ఉంటారని ఎవరు పట్టించుకోవడంలేదని పలువురు చర్చించుకుంటున్నారు ఎప్పటికైనా ప్రమాదం జరిగే అవకాశాలు ఉన్నాయని చెట్టును ఎంత తొందరగా తొలగిస్తే అంత ప్రమాదం నుంచి తప్పించిన వారవుతారని ప్రజలు కోరుతున్నారు.

## ఎఫ్. ఎ. క్యూ (వరి ధాన్యం సరసమైన సగటు నాణ్యత) నిబంధనల ప్రకారం వరి కొనుగోలు జరగాలి.

**- రైస్ మిల్లర్లకు నాణ్యమైన వడ్లు ఇస్తేనే మంచి బియ్యాన్ని వారి నుండి తీసుకోగలుగుతాం...**

**- ఎం ఏ ఓ . ఏ ఈ ఓ ల వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి...**





**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** వరి ధాన్యం సరసమైన సగటు నాణ్యత (ఎఫ్. ఎ . క్యూ) నిబంధనలకు అనుగుణంగా కొనుగోలు జరిగేవిధంగా చూడాల్సిన బాధ్యత వ్యవసాయ అధికారులపై ఉందని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు.బుధవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ నుండి మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తీర్ణాధికారులతో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇటీవల కొనుగోలు కేంద్రాలు సందర్శించినప్పుడు చాలా చోట్ల వరిలో తాలు, మట్టి, గడ్డి ఎక్కువగా కనిపిస్తుందని అన్నారు. నాణ్యమైన వడ్లు ఇవ్వకుంటే మిల్లర్లు తీసుకోడానికి ఇష్టపడరని అదేవిధంగా వారికి ఇచ్చిన వడ్ల నుండి నాణ్యమైన బియ్యం సేకరించాల్సి ఉంటుందన్నారు. మండల వ్యవసాయ అధికారులు, ఎ.ఈ.ఒ లు ఖచ్చితంగా కొనుగోలు కేంద్రాలను సందర్శించి వడ్లలో గడ్డి, తాలు, మట్టి లేకుండా సరైన తేమతో కూడిన వడ్లు కొనుగోలు చేసే విధంగా కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు సూచించాలన్నారు. వడ్లను తూర్పు పట్టి , ఎండబెట్టి ఇచ్చేవిధంగా రైతులకు సైతం అవగాహన కల్పించాలని సూచించారు . కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు తప్పులు చేస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎఫ్. ఎ.క్యూ ప్రమాణాలతో ఇచ్చిన వడ్లను మిల్లర్లు సకాలంలో దించుకోకున్నా , లేక తరుగు పేరుతో కోతలు విధించిన మిల్లులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. సరసమైన సగటు నాణ్యత నిబంధనల ప్రకారం నాణ్యమైన వడ్లు మిల్లులకు ఇవ్వాల్సిన బాధ్యత రైతులు, వ్యవసాయ అధికారుల పై ఉందన్నారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి గోవింద్ నాయక్, జిల్లా సివిల్ సప్లై అధికారి విశ్వనాథ్, జిల్లా కోఆపరేటివ్ అధికారి బి.రాణి, వ్యవసాయ మండల, క్లస్టర్ అధికారులు, తదితరులు వి. సి లో పాల్గొన్నారు.

## గోపాలపేట మండలంలో సజావుగా కొనసాగుతున్న భూ భారతి రెవెన్యూ సదస్సులు....

**- రెవెన్యూ సదస్సును సందర్శించి ఎప్పటికప్పుడు తీసుకోవాల్సిన చర్యలపై దిశా నిర్దేశం చేసిన జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి....**



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన భూ భారతి చట్టం (ఆర్.ఒ.ఆర్ యాక్టు)2025 లో భాగంగా వనపర్తి జిల్లాలోని గోపాల్పేట మండలాన్ని పైలెట్ మండలంగా గుర్తించి మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో రెవెన్యూ అధికారులు స్వయంగా గ్రామాల్లోకి వెళ్లి ప్రజల నుండి భూ ఫిర్యాదులను స్వీకరిస్తున్నారు. ఇందులో భాగంగా బుధవారం గోపాల్పేట మండలంలోని పోల్కే పహాడ్, చాకలిపల్లి గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. జిల్లా కలెక్టర్ పోల్కే పహాడ్ గ్రామంలో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సును పరిశీలించారు. ప్రజలు తమ సమస్యలు తీసుకొని రెవెన్యూ సదస్సుకు వచ్చిన వారికి నిర్ణిత ప్రొఫార్మలో పూరించి ఇచ్చే విధంగా ఇద్దరు రెవెన్యూ సిబ్బందిని కూర్చోబెట్టారు. దరఖాస్తులోని సమస్యను అర్థం చేసుకొని పరిష్కరించే విధంగా గ్రామానికి చెందిన రెవెన్యూ రికార్డులు పాత ఆర్. ఒ . ఆర్ రిజిస్టరు, పహాని రికార్డులు, చేసాల వంటి రికార్డులతో పాటు ప్రస్తుతం ఆన్లైన్ ఉన్న భూ రికార్డులను రెవెన్యూ అధికారులు క్షుణ్ణంగా పరిశీలిస్తూ పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నారు. ఎన్నో సంవత్సరాల నుండి అపరిష్కృతంగా ఉన్న భూ సమస్యలు భూ భారతి రెవెన్యూ సదస్సు ద్వారా పరిష్కారం అవుతుందని రైతులు ఎంతో నమ్మకంతో సదస్సుకు వస్తున్నారు. సమస్య ఉన్న ప్రతి రైతు రెవెన్యూ సదస్సును సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు.భూ సమస్య ఉన్న ప్రతి ఒక్కరూ రెవెన్యూ శాఖను సద్వినియోగం చేసుకునే విధంగా గ్రామాల్లో ప్రజలను అవగాహన కల్పించాలని సూచించారు ఈ రోజు మండలంలోని పోల్కే పహాడ్ గ్రామంలో 44 దరఖాస్తులు, చాకలిపల్లి గ్రామం నుండి 29 వెరసి ఈ రోజు 73 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. ఆర్డీవో సుబ్రహ్మణ్యం, తహసిల్దార్ రాజు, డిటి తిలక్ రెడ్డి ఇతర రెవెన్యూ సిబ్బంది తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

## శాస్త్రవేత్తల ఆధ్వర్యం లో రైతులకు పంటలపై అవగాహన సదస్సు




**వనపర్తి రూరల్ మేజర్ న్యూస్ :** వనపర్తి మండల పరిధిలోని చిట్యాల గ్రామంలో వ్యవసాయ కళాశాల పాలెం శాస్త్రవేత్తలచే రైతులకు పంటలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ , సింగిల్ విండో చైర్మన్ వెంకట్రావు మాట్లాడుతూ రైతులు వ్యవసాయ శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారుల సూచనలు పాటించాలని రైతులను కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కళాశాల శాస్త్రవేత్త %ణతీ%.సిద్ధప్ప మాట్లాడుతూ తక్కువ యూరియా వాడండి సాగు పెట్టుబడి తగ్గించండి అధికంగా యూరియా ఇతర ఎరువులను అధికంగా వాడటం వలన పంట పెట్టుబడి పెరగడమే కాక నేల ఆరోగ్యం దెబ్బతిని భూసారం తగ్గిపోతుంది కావున సరియైన మోతాదులోనే ఎరువులు వాడాలని సూచించారు. రైతు సోదరులు ముఖ్యంగా విత్తనాలు,ఎరువులు మరియు పురుగుమందులు కొనేటప్పుడు రసీదులను పంట అయిపోయే వరకు జాగ్రత్తగా దాచుకోవాలని సూచించారు. వివిధ పంటలలో సాగు నీటిని వృధా కాకుండా ఆదా చేయాలని సూచించారు. సాంప్రదాయ పంటలలో పంట మార్పిడి కచ్చితంగా పాటించాలని లేనిచో ఒకే రకమైన పంట వేయడం వలన తెగుళ్లు ఎక్కువగా రావడం పంట వలన దిగుబడి తగ్గిపోతుంది. అంతేకాకుండా రైతులు పంట పొలాల్లో పొలం గట్ల పైన విరివిగా చెట్లు నాటాలని దీనివలన పర్యావరణ సమతుల్యత కాపాడవచ్చు అని సూచించారు. వ్యవసాయ అధికారి కురుమయ్య మాట్లాడుతూ రైతులు వేసవి దుక్కులు చేసుకోవాలని,అలాగే పచ్చి రొట్టె ఎరువులను ప్రతి ఒక్కరు వినియోగించి రసాయనిక ఎరువుల వాడకము తగ్గించి భూసారాన్ని పెంపొందించాలని కోరడం జరిగింది. ముఖ్యంగా వానాకాలం పంట మరియు యాసంగి పంటల అనంతరం వ్యర్థాలను లేదా కొయ్యలను కాల్చరాదని భూమిలో కలియదున్నాలని తెలిపారు. ఉద్యాన శాఖ అధికారి శివతేజ మాట్లాడుతూ ఆయిల్ ఫామ్ పంటను అధిక మొత్తంలో సాగు చేయుటకు రైతులు ముగ్గు చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ శాంతన్న ప్రియునిక్ ఆయిల్ ఫామ్ కంపెనీ ప్రతినిధులు మరియు చిట్యాల, అచ్చుతాపురం మరియు రాజనగరం గ్రామాల రైతులు వ్యవసాయ కళాశాల పాలెం వారి సిబ్బంది విలాకర్ దివ్య ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## అందాల పోటీలు నిర్వహించి మహిళల ఆత్మగౌరవాన్ని అగౌరాపరుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం - ఐద్వా, డివైఎఫ్ఐ



**నాగర్ కర్నూల్,మేజర్ న్యూస్:** మహిళల ఆత్మ గౌరవాన్ని కించపరిచే విధంగా హైదరాబాద్ లో జరిగే మిస్ వరల్డ్ అందాల పోటీలను రద్దు చేయాలనీ ఐద్వా జిల్లా కార్యదర్శి కందికొండ గీత డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి నాగపూర్ మధు డిమాండ్ చేశారు. బుధవారం అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా )భారత ప్రజాతంత్ర యువజన సమైక్య (డివైఎఫ్ఐ) సంఘాల ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలపై రోజు రోజుకు దేశంలో, రాష్ట్రంలో హత్యలు, అత్యాచారాలు పెరిగి పోతుంటే అరికట్టాల్సిన ప్రభుత్వాలు దాని విస్మరించి అందాల పోటీలతో మహిళలను అంగట్లో సరకులాగా మార్చి మహిళలపై దాడులు పెంచి పోషించే విధంగా చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మిస్ వరల్డ్ పోటీలకు పెట్టె ఖర్చును 200 కోట్లు అమ్మాయిలకు రక్షణకు, ఉపాధి కల్పనకు,విద్యార్థుల చదువులకు ఖర్చు పెట్టొచ్చని అన్నారు. సంక్షేమ పతకాలకు డబ్బులు లేవని చేతులెత్తేసిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారని అన్నారు. అందాల పోటీలను రద్దు చేయాలనీ లేని పక్షంలో మహిళల అగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఐద్వా నాయకురాలు శోభ లక్ష్మి వెంకటమ్మ లక్ష్మమ్మ అలివేల డివైఎఫ్ఐ నాయకులు శివరాం మల్లికార్జున్ సుభాష్ కుర్మయ్య సుల్తాన్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వాసవి మాత జయంతి ఉత్సవాలు



**ధన్వాడ మేజర్ న్యూస్ :** ధన్వాడ మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయం నందు శ్రీ వాసవి మాత జయంతి ఉత్సవాలను ఆర్యవైశ్యులు ఘనంగా నిర్వహించారు. ఉదయము పురవీధులగుండా పల్లకి సేవ నిర్వహించారు. తదనంతరం అమ్మవారికి అభిషేకం కుంకుమార్చన, భోజన కార్యక్రమం నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో తాసిల్దార్ సింధుజ, మాజీ జెడ్పిటిసి మద్దిలవిడి వెంకటరెడ్డి, జుట్ల సత్యనారాయణ గౌడ్, కాపర్తి రాములు శెట్టి, సుంకు బద్రి నారాయణ, సుంకు నర్సింలు, సుంకు ఉమేష్, సుంకు సాయిబాబా, భారయ్య శెట్టి,కాపర్తి సంతోష్, సుంకు రమేష్, సుంకు వీరేష్, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## వివాహ ప్రధానానికి హాజరై ఆశీర్వదించిన మాజీ మంత్రి



**గోపాలపేట మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని బుద్ధారం గ్రామానికి చెందిన టిఆర్ఎస్ కార్యకర్త సొడే వెంకటయ్య కూతురు వివాహ ప్రధానానికి మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి హాజరై పెళ్లికూతురును ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు తిరుపతయ్య యాదవ్ శేఖర్ మతిన్ బిల్లా కంటి రాజు శ్రావణ్ కుమార్ వెంకటయ్య కృష్ణారావు శేఖర్ గౌడ్ లక్ష్మయ్య లచ్చగాడు పూల్యా రాందాస్ వెంకటేష్ ఎండి గౌస్ రాజు సిద్ధిరాములు గోపాల్ రావు కురుమయ్య తోళ్ళ రవి యాదయ్య రాముడు ఓంకార్ రాజు మాసయ్య కావలి కృష్ణయ్య రంగయ్య అర్జునయ్యా భీముడు శ్రీను వెంకటస్వామి లక్ష్మీనాచారి మల్లేష్ చిన్నయ్య తదితరులున్నారు.

## గన్ని బ్యాగులు లారీల కొరత వల్ల రోడ్డుపై ధర్నా నిర్వహించిన రైతులు



**వనపర్తి రూరల్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని అంకూరు గ్రామ ప్రజలు వరి కొనుగోలు కేంద్రాలలో గన్ని బ్యాగులు లారీల కొరత వల్ల ధాన్యం వరి కొనుగోలు కేంద్రాలలో నిలిచిపోయాయని సంబంధిత అధికారులు పట్టించుకోవడంలేదని రోడ్డుపై ధర్నా నిర్వహించారు. రోడ్డుకు అడ్డంగా ముళ్ళకంపలు బైకులు పెట్టి రోడ్డుపై బైఠాయించి ధర్నా నిర్వహించడంతో రాకపోకలు నిలిచిపోయాయి వరి కొనుగోలు కేంద్రంలో 6000, బస్తాలు నిలిచిపోయాయని వారం రోజులైనా వరి ధాన్యం వరి కొనుగోలు కేంద్రాల్లోనే ఉన్నాయని వడ్లు ఎండకు ఎండుతూ వానకు తడుస్తున్నాయని ధాన్యము తరలించడానికి లారీలు రాకపోవడంపై రైతులు ప్రశ్నిస్తే అధికారులు సమాధానం దాటవేస్తున్నారని అకాల వర్షానికి రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని అధికారులుస్పందించడం లేదని రోడ్డుపై ధర్నా చేస్తున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్డుపై ధర్నా చేస్తున్న రైతుల వద్దకు పిఎసిఎస్ చైర్మన్ వెంకట్రావు రూరల్ ఎస్సై జలంధర్ రెడ్డి చేరుకొని గన్ని బ్యాగులు అందించడంతోపాటు లారీలను సకాలంలో పంపిస్తామని హామీ ఇవ్వడంతో రైతులు ధర్నా విరమిచ్చారు.

## అగ్ని ప్రమాదానికి గురైన బోరు కేబుల్ పైప్ లైన్



**గోపాలపేట మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని బుద్ధారం గ్రామానికి చెందిన రైతుల బోర్ పైపులు కేబుల్ వైర్లుఅగ్ని ప్రమాదానికి గురైనట్లు తెలిపారు గ్రామానికి చెందిన బొగ్గు కురుమయ్య కావాలి బాలయ్య లంబాడి బాల్య సంఘం కృష్ణయ్య నాగిశెట్టి నరసింహ రైతుల పొలాల్లో బోరు కేబుల్ పైపులు ప్రమాదవశాత్తు అంటుకున్నట్లు తెలిపారు గుర్తుతెలియని వ్యక్తులు వరి కోయ్యలకు అంటించడంతో అది భూమి మొత్తం అంటుకుంటూ పక్క పొలాల్లో ఉన్న బోరు పైపులు కేసింగ్ వైర్లు అంటుకున్నాయని దాదాపు వాటి విలువ 50 వేలు నష్టం జరిగిందని రైతులు వ్యాపోయరు.

## ప్రతి రైస్ మిల్లు 5000 బస్తాల దొడ్డు వడ్లు ఖచ్చితంగా దించుకోవాలి :అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు



**వనపర్తి రూరల్ మేజర్ న్యూస్ :** వనపర్తి మండలంలోని చిట్యాల గోదాము, చీమనగుంట పల్లి లోని స్వామి రైస్ మిల్, నాగవరం లోని పవనపుత్ర రైస్ మిల్లుల్ని అదనపు కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. మిల్లుకు దొడ్డు వడ్లు వస్తె దింపుకొను అని పక్కన పెట్టడానికి వీలు లేదని కచ్చితంగా ప్రతి మిల్లు 5000 బస్తాల దొడ్డు బియ్యం దించుకోవాలని ఆదేశించారు. అదేవిధంగా వచ్చిన లారీలను పోయించాలని త్వరగా అన్లోడ్ చేసే విధంగా హమాలీల సంఖ్యను పెంచాలని ఆదేశించారు. రైతులకు ఇబ్బందులు కలగకుండా ప్రతి కొనుగోలు కేంద్రానికి ఒక లారీ పెట్టాలని ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్లను ఆదేశించారు.

## ఉచిత వేసవి శిక్షణ శిబిరాని విద్యార్థిలు ఉపయోగించుకోవాలి: డీఈఓ యం గోవింద రాజులు

**ధన్వాడ మేజర్ న్యూస్ :** ధన్వాడ బాలుర ఉన్నత పాఠశాలలో కొనసాగుతున్న వేసవి శిక్షణా శిబిరాన్ని డి ఇ ఓ యం గోవింద రాజులు సందర్శించి విద్యార్థుల పెర్ఫార్మన్స్ ను అభినందించి, ప్రభుత్వం కల్పిస్తున్న ఉచిత వేసవి శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకోవాలని పలు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో పాఠశాల హెడ్మాస్టర్ నరసింహాచారి, విద్యార్థులు పాల్గొన్నారు.

# అపరిష్కృతంగా ఉన్న భూ సమస్యలు భూభారతి ద్వారా పరిష్కారం

### - జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి




**గోపాలపేట మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి చట్టం ద్వారా అపరిష్కృతంగా ఉన్న భూ సమస్యలు పరిష్కారమవుతాయని జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి అన్నారు బుధవారం మండల పరిధిలోని పోలికే పాడు చాకల్ పల్లి గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించారు కలెక్టర్ గ్రామంలో నిర్వహిస్తున్న సదస్సును పరిశీలించారు ప్రజలు తమ సమస్యలు తీసుకొని వచ్చిన వారికి నిర్ణీత సమయంలో ప్రో ఫార్మ లో పూరించి ఇచ్చే విధంగా ఇద్దరు రెవెన్యూ సిబ్బందిని కూర్చోబెట్టారు దరఖాస్తులోని సమస్యను అర్థం చేసుకొని పరిష్కరించే విధంగా గ్రామానికి చెందిన రెవెన్యూ రికార్డులు పాత ఆర్ ఓ ఆర్ రిజిస్టర్ పహాని రికార్డులు చేసాల వంటి రికార్డులతో పాటు ప్రస్తుతం ఆన్లైన్ ఉన్న భూ రికార్డులను రెవెన్యూ అధికారులు క్షుణ్ణంగా పరిశీలిస్తూ పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు ఎన్నో సంవత్సరాల నుండి పరిష్కారం కానీ భూ సమస్యలు భూభారత రెవెన్యూ సదస్సు ద్వారా పరిష్కారం అవుతుందని రైతులు ఎంతో నమ్మకంతో సదస్సుకు వస్తున్నట్లు వివరించారు సమస్య ఉన్న ప్రతి రైతు రెవెన్యూ సదస్సును సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు భూ సమస్య ఉన్న ప్రతి ఒక్కరు రెవెన్యూ శాఖను సద్వినియోగం చేసుకునే విధంగా గ్రామాల్లో ప్రజలను అవగాహన కల్పించాలని సూచించారు పోలికే పాడు గ్రామంలో 44 దరఖాస్తులు చాకల్ పల్లి గ్రామంలో 29 దరఖాస్తులు మొత్తం 73 దరఖాస్తులు వచ్చినట్లు తాసిల్దార్ తెలిపారు ఈ కార్యక్రమంలో ఆర్డీవో సుబ్రహ్మణ్యం తాసిల్దార్ రాజు డిడి తిలక్ రెడ్డి రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

# రాబోయే వర్షాకాలంలో ఎలాంటి సీజనల్ వ్యాధులు ప్రబలకుండా వైద్యశాఖ అధికారులు అన్ని జాగ్రత్తలు తీసుకోవాలి....

### - వైద్య శాఖ అధికారుల సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి...



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** రానున్న వర్షాకాలన్ని దృష్టిలో పెట్టుకొని జిల్లాలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అన్ని ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం పై సన్నద్ధం కావాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. బుధవారం కలెక్టర్ తన ఛాంబర్ లో వైద్య ఆరోగ్యశాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. వర్షాకాలంలో ప్రజలు దోమల వల్ల డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్, చికన్ గునియా, డయేరియా వంటి వ్యాధుల బారిన పడకుండా అన్ని ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని సూచించారు. దోమల నివారణకు వారంలో రెండు రోజులు డ్రై డే పాటించడం, ఫాగ్ మిషన్లు సిద్ధం చేసుకోవడం, జ్వరం సర్వే, అవసరమైన మందులు సిద్ధంగా ఉంచుకోవడం వంటివి ముందస్తుగా ప్రణాళికలు చేసుకోవాలని సూచించారు. జిల్లాలో ఇప్పటి వరకు చేపట్టిన మిషన్ మధుమేహ పై సమీక్షిస్తూ జిల్లాలో గుర్తించిన 19, 643 మంది డయాబెటిస్ రోగులకు ప్రతి మూడు నెలలకు ఒకసారి హెచ్.బి.ఎ.1 సి రక్త పరీక్షలు నిర్వహించాలని సూచించారు. దానితోపాటు వారికి అవసరమైన ఎల్.ఎఫ్.టి. సి.బి.పి. వంటి పరీక్షలు నిర్వహించి రోగి పూర్తి బయోడేటా ను గూగుల్ షీట్ లో నమోదు చేయాల్సిందిగా ప్రోగ్రాం ఆఫీసర్ డా. రామచంద్ర రావు ను ఆదేశించారు. అదేవిధంగా మహిళల్లో వచ్చే బ్రెస్ట్ క్యాన్సర్ లక్షణాలను ముందుగానే గుర్తించే విధంగా ఏ.ఎన్.యం, స్టాఫ్ నర్స్ లకు శిక్షణ ఇచ్చి జిల్లాలో 30 సంవత్సరాల వయస్సు పైబడిన మహిళలకు పరీక్షించే విధంగా కార్యాచరణ ప్రణాళిక చేపట్టాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని ఆదేశించారు. ఆర్.బి.ఎస్. కె ద్వారా పాఠశాలల్లో విద్యార్థులకు నిర్వహించే వైద్య పరీక్షలు వాటి పూర్తి వివరాలు గూగుల్ షీట్ లో పొందుపరచే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఏ.ఎన్.సి. నమోదు, ప్రసవాల పై సమీక్ష నిర్వహించారు. వనపర్తి జిల్లాలో గత సంవత్సరం ఏప్రిల్ నుండి ఈ సంవత్సరం మార్చి వరకు కేవలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో 715 సాధారణ ప్రసవాలు జరగటం పై వైద్య సిబ్బందిని అభినందించారు. ఇది చాలా గొప్ప ముందడుగు అని, దీనిని ఇదేవిధంగా కొనసాగించాలని సూచించారు. దీనివల్ల ప్రైవేట్ ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్యను అరికట్టడమే కాకుండా పట్టణంలోని మాతా శిశు ఆరోగ్య కేంద్రం పై భారం తగ్గించిన వారవుతారన్నారు. గ్రామాల్లో గర్భిణులకు సమయానికి ఎ.ఎన్.సి. నమోదు చేయడం, ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు నిర్వహించడం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సుఖ ప్రసవాలు చేసే విధంగా గర్భిణీలు వారి కుటుంబ సభ్యులకు విశ్వాసాన్ని నెలకొల్పాలని సూచించారు. జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ శ్రీనివాస్, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సాయినాథ్ రెడ్డి, డాక్టర్ రామచంద్ర రావు, డాక్టర్ పరిమళ, డాక్టర్ మంజుల పాల్గొన్నారు.

# సవారమ్మ, మారెమ్మ అమ్మ వారి దేవర సందర్భంగా అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి





**ధరూర్ మేజర్ న్యూస్ :** మండలం పరిధిలోని ర్యాలంపాడు,కోతుల గిద్ద గ్రామంలోని గ్రామదేవత పెద్దమ్మ, ఈదమ్మ, లక్ష్మమ్మ దేవర సందర్భంగా అమ్మవారిని దేవాలయం లో ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులను పొందడం జరిగినది. అదే విధంగా మల్దకల్ మండలం పరిధిలోని అమరవాయి గ్రామంలో సవారమ్మవ్వ %ఒ% కర్రెమ్మవ్వ దేవర అమ్మ వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి అనంతర అమరవాయి గ్రామంలో నాయకుడు తిమ్మారెడ్డి ఇంట్లో దేవర సందర్భంగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి నాయకులతో కలిసి తేనేటి విందులో పాల్గొని జరిగినది. ఎమ్మెల్యేకి గ్రామ నాయకులు శాలువా కప్పి పుష్పగుచ్చం ఇచ్చి ఘనంగా సత్కరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామంలోని గ్రామ దేవతలను పూజించడం వల్ల గ్రామానికి ఇలాంటి చెడుగాలి సుఖకుండా గ్రామం పై ఎలాంటి నరదృష్టి రాకుండా గ్రామదేవతలు కాపాడడం జరుగుతుంది.గ్రామంలో ప్రతి ఇంట్లో దేవర సందర్భంగా పండగ వాతావరణం నెలకొంది జరిగినది.గ్రామదేవతలు ఆశీస్సులతో గ్రామంలోని ప్రజలు సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో నిండు నూరేళ్లు నూరేళ్లు జీవించాలని మనస్ఫూర్తిగా అమ్మవారిని కోరుకోవడం జరిగినది. కార్యక్రమంలో మాజీ ఎంపీపీలు విజయ్, రాజారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ గోపాల్ రెడ్డి, నాయకులు తూం కృష్ణ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి , తిమ్మారెడ్డి, రంగస్వామి, పురుషోత్తం రెడ్డి, జనార్దన్ రెడ్డి, మహేష్ , నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జమ్ము కాశ్మీర్‌లో పల్గామ్ ఉగ్రదాడిని ఏబీవీపీ తీవ్రంగా ఖండిస్తున్నది




**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** జమ్ము కాశ్మీర్‌లోని పల్గామ్ ప్రాంతంలో జరిగిన ఉగ్రవాద దాడిలో అమాయకుల ప్రాణాలు కోల్పోయిన ఈ ఘోరమైన సంఘటన దేశ ప్రజల మనసులను తీవ్రంగా కలిచివేసింది. అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) ఈ అమానుషమైన, దుర్మార్గమైన చర్యను గట్టిగా ఖండిస్తున్నది. దేశ భద్రత, ప్రజల రక్షణ కోసం యువశక్తిగా ఎల్లప్పుడూ ముందుండే సంస్థగా ఏబీవీపీ, బాధిత కుటుంబాలకు సంపూర్ణ మద్దతుగా నిలుస్తోంది. భద్రతా బలగాలకు, పోలీసు శాఖకు అవసరమైన అన్ని విధాల సహకారం అందించేందుకు మా కార్యకర్తలు సిద్ధంగా ఉన్నారు.ఈ ఘటన నేపథ్యంలో ప్రజల్లో దేశభక్తి, సామాజిక బాధ్యత పట్ల అవగాహన పెంపొందించేందుకు అవగాహన కార్యక్రమాలు, సేవా కార్యక్రమాలు, యువతను చైతన్యవంతంగా మేల్కొలిపే కార్యక్రమాలను ఏబీవీపీ చేపట్టనున్నది.ఈ సందర్భంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జ్ఞానేశ్వర్ మాట్లాడుతూ, "దేశ భద్రత కోసం ప్రాణాలు అర్పించిన వారికి ఇది చిన్న నివాళి. దేశాన్ని రక్షించేందుకు యువత కూడా ముందుకు రావాల్సిన అవసరం ఉంది. ప్రతి విద్యార్థి దేశభక్తి భావనతో ఎదగాలని, సమాజంలో చైతన్యం తీసుకురావడంలో ఏబీవీపీ ముందుండాలనే మా లక్ష్యంతో ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం," అని అన్నారు.ఈ క్రమంలో వనపర్తి జిల్లా పోలీస్ అధికారి ఎస్పీ కి వినతిపత్రం అందజేయడమైనది. భద్రతా వ్యవస్థను బలోపేతం చేయడంలో ఏవిధమైన సహాయ సహకారాలు అవసరమైనా అందించేందుకు మా కార్యకర్తలు సిద్ధంగా ఉన్నారని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పవన్, మధు, భరత్, అభి పాల్గొనడం జరిగింది.

# భూభారతి భూ సమస్యల పరిష్కారానికి చక్కటి వేదిక: ఆర్డీవో వెంకట ఉపేందర్ రెడ్డి





**కీసర, మేజర్ న్యూస్ (మే, 7):**

భూభారతి చట్టం 2025 అమలులో భాగంగా మేడ్చల్%-%మల్కాజిగిరి జిల్లాలో రెవెన్యూ సదస్సులు సజావుగా కొనసాగుతున్నాయి. బుధవారం కీసర మండలంలోని కీసర, అంకిరెడ్డిపల్లి, చీర్యాల రెవెన్యూ గ్రామాల్లో నిర్వహించిన సదస్సుల్లో రెవెన్యూ డివిజనల్ అధికారి వెంకట ఉపేందర్ రెడ్డి పాల్గొని రైతులతో భూసంబంధిత అంశాలపై ప్రత్యక్షంగా చర్చించారు. చట్ట లక్ష్యాలను వివరించి, వారి సందేహాలకు సమాధానాలు ఇచ్చారు. అనంతరం ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. అధికారులు స్వీకరించిన దరఖాస్తులను భూభారతి పోర్టల్‌లో నమోదు చేసి, వాటిని క్షేత్ర స్థాయిలో పరిశీలించి సమస్యలను పరిష్కరించాలని ఆర్డీవో అధికారులకు సూచించారు. హెల్ప్ డెస్క్ సిబ్బంది రైతులకు సహకరించాలని ఆదేశించారు.

***బుధవారం 350 దరఖాస్తులు:***

కీసర, అంకిరెడ్డిపల్లి రెవెన్యూ పరిధిలో 243, చీర్యాల రెవెన్యూ పరిధిలో 107 దరఖాస్తులు స్వీకరించామని అధికారులు తెలిపారు. మొత్తం 350 దరఖాస్తులు వచ్చాయని పేర్కొన్నారు. ప్రజల స్పందనపై సంతృప్తి వ్యక్తం చేసిన ఆర్డీవో, సదస్సుల నిర్వహణ తీరును పరిశీలించి అధికారులకు కొన్ని సూచనలు చేశారు.

***నేడు మరో రెండు గ్రామాల్లో సదస్సులు:***

గురువారం కీసర దాయర, హరిదాసుపల్లి రెవెన్యూ గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ అవకాశాన్ని రైతులు వినియోగించుకొని తమ భూసంబంధిత సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావాలని ఆర్డీవో వెంకట ఉపేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. "సదస్సులే సమస్యల పరిష్కారానికి వేదికలుగా ఉండాలి" అని ఆయన పేర్కొన్నారు. ఈ సదస్సులలో ఎంఆర్ఓ అశోక్ కుమార్, రెవెన్యూశాఖ సిబ్బంది, రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## సబితా ఇంద్రారెడ్డి పై న్యాయస్థానం తీర్పు హర్షనీయం.....

**మహేశ్వరం, మేజర్ న్యూస్ (మే 07 ):**



మాజీమంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిని న్యాయస్థానం నిర్దోషిగా ప్రకటించడం హర్షించదగ్గ విషయమని తుక్కుగూడ మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షుడు సామెల్ రాజ్ సంతోషం వ్యక్తం చేశారు. బుధవారం ఆయన పత్రికా ప్రకటనలో తెలుపుతూ.... న్యాయ స్థానం మీద ఉన్న నమ్మకంతో ఎంతోమంది అబండాలు మోపిన న్యాయస్థానం తీర్పుతో ప్రతిపక్షాలకు చెంప చెల్లుమ నిపించిందని అన్నారు. ఎలక్షన్లో వచ్చినప్పుడల్లా సబితా రెడ్డి జైలుకు వెళ్లడం ఖాయమని ప్రచారం చేసిన వారందరికీ న్యాయస్థాన తీర్పు కనువిప్పు కలిగిందని తెలిపారు. ప్రజల మనిషి ప్రజలతో మమేకమై ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేసిన ఓర్వలేని ప్రతిపక్షాలు న్యాయస్థానం తీర్పుతో మాట రాకుండా ఉండిపోయారని ఆయన పేర్కొన్నారు. ఇప్పటికైనా ప్రతిపక్ష పార్టీలు నోరును అదుపులో పెట్టుకొని మాట్లాడాలని సూచించారు.

## ఇంటర్ పరీక్ష ఫీజు తేది పెంపు..

### జిల్లా ఇంటర్ నోడల్ అధికారి శంకర్ నాయక్



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ ( మే 07):**

ఇంటర్ అడ్వాన్స్ సప్లీమెంటరీ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు ఈనెల 8వ తేదీ వరకు వెయ్యి రూపాయల అపరాధ రుసుము తో పరీక్ష ఫీజు ను సంబంధిత కళాశాల లలో చెల్లించ వచ్చునని జిల్లా ఇంటర్ విద్య నోడల్ అధికారి ఎన్. శంకర్ తెలిపారు. విద్యార్థులు వారి తల్లి దండ్రులు, సంబంధిత కళాశాలల ప్రిన్సిపాళ్ళు విద్యార్థులు పరీక్ష ఫీజు త్వరగా చెల్లించేలా చర్యలు తీసుకోవా లన్నారు. దీనిని పరీక్షలు వ్రాసే విద్యార్థులు దృష్టిలో ఉంచు కొని పరీక్షలఫీజు చెల్లించాలన్నారు.

## కొత్రేపల్లిలో నీటి కష్టాలు....

**వికారాబాద్, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 07 ) :**

వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని 5 వ వార్డ్ కొత్రేపల్లి లో మిషన్ భగిరత నీరు గత 4 రోజుల నుండి రాకపోవడం గ్రామ ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. దీంతో దగ్గరలోని బావిలో నీటిని బిందెలతో తెచ్చుకుంటున్నారు. గత నాలుగు రోజుల నుండి తమకు ఇదే పరిస్థితి వస్తుందని తెలుపు తున్నారు. తమ వార్డ్ ఆపరేటర్ కు ఎన్నిసార్లు ఫోన్ చేసిన స్పందించడం లేదని వాపోతున్నారు. సమ యానికి ఫిల్టర్ బెడ్ వద్ద వాల్స్ ఓపెన్ చేస్తే తమ గ్రామానికి నీరు వస్తుందని కానీ ఆపరేటర్ నిర్లక్షంగా వ్యవహరించడం తో తమ వార్డు కు నీరు అందడం లేదని తెలువుతున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ కమీషనర్ స్పందించి తమ వార్డు కు నీరు అందేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



సూర్య
www.suryaa.com
గురువారం
8 మే 2025

## విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతిచెందిన సంఘటన మండల పరిధిలోని సిద్దోటంలో బుధవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సిద్దోటం గ్రామానికి చెందిన కోస్గి వెంకటయ్య(75)గత నాలుగు సంవత్సరాలుగా మండల పరిధిలోని కామారం శివారులో గల హర్షవర్ధన్ రెడ్డి మామిడి తోటలో పనులు నిర్వహిస్తున్నారు.ఈనెల 5వ తేదీన మామిడి తోట పనులకు వెళ్లి వెంకటయ్య తిరిగి ఇంటికి రానందున,కుటుంబ సభ్యులు వెతికిన ఆచూకీ లభించలేదు.బుధవారం ఉదయం మామిడి తోటలో ట్రాన్స్ ఫారం పక్కన కరెంటు షాక్ తగిలి మరణించినట్లు,వెంకటయ్య మరణం పట్ల ఎలాంటి అనుమానాలు లేవని భార్య బుచ్చమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై విక్రమ్ తెలిపారు.

## జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా నరేందర్ చారి



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** మండల పరిధిలోని పోమాల గ్రామానికి చెందిన వడ్ల నరేందర్ చారి మహబూబ్ నగర్ జిల్లా(హెచ్.యంటీవీ) కరస్పాండెంట్ గా విధులు నిర్వహిస్తున్నారు.మంగళవారం జరిగిన మహబూబ్ నగర్ ప్రెస్ క్లబ్ ఎన్నికలలో ప్రెసిడెంట్ స్థానానికి ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ చేసి ఘన విజయం సాధించినందుకు,పోమాల గ్రామ ప్రజలు,మండల ప్రముఖులు హర్షం వ్యక్తం చేస్తూ,మహబూబ్ నగర్ నూతన ప్రెస్ క్లబ్ అధ్యక్షులు నరేందర్ చారికి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా నరేందర్ చారి మాట్లాడుతూ,జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా ఎన్నికైనందుకు చాలా సంతోషంగా ఉందని,నాపై నమ్మకంతో నావిజయానికి సహకరించిన జర్నలిస్టు మిత్రులందరికీ,నాకు శుభాకాంక్షలు తెలిపిన వారందరికీ ప్రత్యేక ధన్యవాదాలు అన్నారు.

## ఆర్ఎన్ఆర్‌ఏరూ.2,304

**నవాబుపేట్ మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని బాలాజీ వ్యవసాయ మార్కెట్ యార్డులో బుధవారం వరి ధాన్యం(ఆర్ఎన్ఆర్)సన్నరకం ధర క్వింటాకు గరిష్టంగా రూ.2,304ధర లబించినట్లు,కనిష్టంగా క్వింటాకు రూ.1,860 ధర లబించినట్లు,బుధవారం ఒక్క రోజే 7,290 బస్తాల ధాన్యం వచ్చిందని,వరి దొడ్డురకం 1010 దాన్యం క్వింటాకు గరిష్టంగా రూ.2,255ధర పలికినట్లు,కనిష్టంగా క్వింటాకు రూ.1,860 ధర లబించినట్లు,మార్కెట్ కార్యదర్శి రమేష్ కుమార్ తెలిపారు.

## విద్యార్థులు పీఎం శ్రీ వేసవి శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి. ఎంఈఓ కురుమూర్తి



**అడ్డాకుల మేజర్ న్యూస్:** జిల్లా విద్యాశాఖ ఆదేశానుసారం అడ్డాకుల మండల కేంద్రం లోని పీఎం శ్రీ జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో బుధవారం నుండి నిర్వహిస్తున్న ఉచిత పిఎం శ్రీ వేసవి శిబిరాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఎంఈఓ కురుమూర్తి కోరారు. ఆరు నుంచి తొమ్మిదవ తరగతులు చదువుతున్న విద్యార్థులు ఈనెల 21 వరకు 15 రోజులపాటు ఉదయం 9 గంటల నుండి 11 గంటల వరకు ఆర్ట్, డ్రాయింగ్, చెస్ బ్యాడ్మింటన్, క్రికెట్ వాలంటీర్ల చేత నేర్పించబడునని అన్నారు. కార్యక్రమంలో హెచ్ఎం జ్యోతి, వాలంటీర్లు మంజుల, భాస్కర్, స్వప్న, తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాసం దరఖాస్తుదారులకు ఇంటర్వ్యూలు



**వంగూరు మేజర్ న్యూస్ :** తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకం కింద మండలం లో వివిధ కార్పొరేషన్ల వారీగా మండల కేంద్రంలో ని ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ కు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో బ్రహ్మాచారి బుధవారం తెలిపారు. ఎస్సీ ఎస్టీ మైనార్టీ ఈ బీసీ ఇతరులకు ఈనెల 8వ తేదీన నేడు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఉదయం 10:30 గంటల నుండి ఇంటర్వ్యూ లు జరుగును. అదేవిధంగా ఈనెల 12వ తేదీ న బీసీ కార్పొరేషన్ దరఖాస్తుదారులకు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఉదయం 10:30 గంటలకు ఇంటర్వ్యూ లు నిర్వహించబడతాయని ఆయన తెలిపారు.

## బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన సామాజిక బాధ్యత - ఎస్సై వెంకటేశ్వర్లు గౌడ్



**లింగాల,మేజర్ న్యూస్:** ప్రతి ఒక్కరూ బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన సామాజిక బాధ్యతగా తీసుకొని బాల కార్మికులను గుర్తించి వారిని పాఠశాలలో చేర్పించే విధంగా చర్యలు తీసుకోవాలని ఎస్సై వెంకటేశ్వర్లు గౌడ్ అన్నారు. బుదవారం లింగాల మండల పరిది లోని సూరాపూర్ గ్రామములో సిఏసిఎల్ (క్యాంపెయిన్ అగేనిస్ట్ చైల్డ్ లేబర్) తెలంగాణ చాప్టర్ కన్వీనర్ ఏంఏ సలీమ్ ఆధ్వర్యంలో 44 రోజుల క్యాంపెయిన్ పోస్టర్స్ విడుదల చేశారు. అంతకుముందు గ్రామ ప్రధాన వీధుల గుండా బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన ఆవశ్యకతపై నినాదాలు ఇస్తూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం నిర్వహించిన బాల కార్మికుల వ్యవస్థ నిర్మూలన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ ఎస్ఐ వెంకటేశ్వర్లు గౌడ్ మాట్లాడుతూ బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రతి ఒక్కరు సహకరించాలని, బడి ఈడు పిల్లలు బడిలోనే ఉండాలన్నారు. బడి బయట పిల్లలను బడిలో చేర్పించి వారి ఉజ్వల భవిష్యత్తుకు పునాది వేయాలని అన్నారు. బాల్యం పిల్లల హక్కు అని వాటిని ఎవరు హరించడం నేరమని అన్నారు. పిల్లల హక్కుల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. సమాజాన్ని పట్టిపీడిస్తున్న బాల కార్మిక వ్యవస్థ, బాల్యవివాహాలు, బాల బాలికల అక్రమ రవాణా రహిత సమాజాన్ని నిర్మూలించడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి అన్నారు. 18 సంవత్సరాల లోపు పిల్లలను పనిలో పెట్టుకుంటే వారిపై బాల కార్మిక నిషేధ చట్టం ప్రకారం చర్యలు తప్పవని హెచ్చరించారు. గ్రామాలలో సైబర్ నేరాల పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సబ్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్ల గౌడ్, సిఏసిఎల్ (క్యాంపెయిన్ అగేనిస్ట్ చైల్డ్ లేబర్) తెలంగాణ చాప్టర్-రాష్ట్ర కన్వీనర్ ఏంఏ సలీమ్ ,సఖీ సెంటర్ సునీత, కార్యదర్శి లలిత, మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు సరసుపతి ,హెడ్ కానిస్టేబుల్ సహదేవ్, మాజీ సర్పంచ్ లక్ష్మమ్మ, మాజీ ఎంపీటీసీ విష్ణుయాదవ్, అంగన్వాడి టీచర్లు మహ్మద, యశోద,ఆశ వర్కర్ నిరంజనమ్మ. ఫీల్డ్ అసిస్టెంట్లు వెంకటేశ్, తిరుపతయ్య.మహిళ సంఘాలు సభ్యులు, యువకులు కోనేరు సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

## కల్వకుర్తిలో నూతన కోర్టు భవనాలకు అనుమతులు ఇవ్వాలి.

### - బార్ అసోసియేషన్ అధ్యక్షులు జె, నరేందర్ రెడ్డి.



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తిలో నాలుగు నూతన కోర్టు భవనాలకు అనుమతులు ఇవ్వాలని కల్వకుర్తి బార్ అసోసియేషన్ అధ్యక్షులు జె, నరేందర్ రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం కల్వకుర్తి పట్టణంలోని బార్ అసోసియేషన్ సమావేశ మందిరంలో విలేకరులతో ఆయన మాట్లాడారు, ఐదు ఎకరాల 13 గుంటల కోర్టు భూమి ఉన్నదని, 1938లో కోర్టు భవనం నిర్మించారని ఇప్పుడు కోర్టు శిథిలావస్థకు చేరిందని నరేందర్ రెడ్డి వెల్లడించారు, నిత్యం పెచ్చులు ఊడి పడుతూ భయాందోళనలకు గురిచేస్తుందన్నారు, వర్షాకాలం వస్తే చాలు కోర్టు మొత్తం కురుస్తుందని విలువైన పత్రాలు తడిసిపోతున్నాయని నరేందర్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు, ఎప్పుడు కూలుతుందో అనే భయం ఇక్కడ కోర్టు పరిస్థితి నెలకొందన్నారు, గత సంవత్సరం స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో 15 లక్షల నిధులతో తాత్కాలికంగా భవనం పైన మొత్తం రేకులతో కప్పు వేయడం జరిగిందన్నారు, ఇటీవల జిల్లా జడ్జిని కలవడం జరిగిందని నాలుగు కోర్టు భవన సముదాయానికి కావలసిన పరిపాలన అనుమతులకు కృషి చేస్తానని మాట ఇవ్వడం జరిగిందని తెలిపారు, ఈ ప్రాంత వాసైన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి గతంలో కోడంగల్ ఎమ్మెల్యే గా ఉన్నప్పుడు కల్వకుర్తి కోర్టును సందర్శించారని, కోర్టు స్థితిగతులు ముఖ్యమంత్రికి తెలుసని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు, శిథిలావస్థలో ఉన్న కోర్టును దృష్టిలో పెట్టుకొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కల్వకుర్తి కోర్టు భవన నిర్మాణాలకు వెంటనే అనుమతులు ఇవ్వాలని బార్ అసోసియేషన్ కల్వకుర్తి అధ్యక్షులు నరేందర్ రెడ్డి కోరారు, ఈ సమావేశంలో బార్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ మల్లేష్, వైస్ ప్రెసిడెంట్ జయంత్ కుమార్, న్యాయవాదులు వెంకట్ రెడ్డి, లక్ష్మీనారాయణ, అమరేందర్, రామ్ గోపాల్, ఎముక జంగయ్య, ప్రశాంత్, నాగరాజు, శ్రీకాంత్, సుభాష్, రమేష్, వెంకటరమణ, లక్ష్మణ్ రాజు తదితరులు ఉన్నారు.

## ప్రతి ఒక్కరూ క్రీడల్లో ప్రతిభ కనబరచాలి.

### - కల్వకుర్తి జైల్ సూపరింటెండెంట్ కేశపాగ చంద్రశేఖర్,



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** ప్రతి ఒక్కరూ క్రీడల్లో ప్రతిభ కనబరిచి ఉన్నత స్థాయికి ఎదగాలని కల్వకుర్తి జైల్ సూపరింటెండెంట్ కేశపాగ చంద్రశేఖర్ సూచించారు. ప్రపంచ అథ్లెటిక్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం కల్వకుర్తి మండల పరిధిలోని మార్చాల గ్రామంలో జిల్లాస్థాయి కిడ్స్ అథ్లెటిక్స్ పోటీలకు ముఖ్య అతిథిగా ఆయన హాజరై జెండా ఊపి క్రీడలను ప్రారంభించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్ననాటి నుండే చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని జైల్ సూపరిండెంట్ చంద్రశేఖర్ క్రీడాకారులకు సూచించారు, క్రీడాకారులు గెలుపోటములు సమానంగా స్వీకరించాలన్నారు, క్రీడలతోనే శరీర ధృతం, మానసిక ఉల్లాసం పెంపొందుతాయని జైల్ సూపర్డెంట్ చంద్రశేఖర్ పేర్కొన్నారు, జిల్లా నలుమూలల నుంచి దాదాపుగా 250 మందికి పైగా క్రీడాకారులు పాల్గొన్నారు, 4 నుంచి 7 సంవత్సరాల వయస్సు, 8 నుంచి 11 సంవత్సరాల వయస్సు,12 నుంచి 14 సంవత్సరాల వయసు గల క్రీడాకారులకు వయో విభాగాల్లో 18 క్రీడాంశాలను నిర్వహించడం జరిగిందని జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ సోలపోగుల స్వాములు తెలిపారు,ఈ కార్యక్రమంలో సంయుక్త కార్యదర్శి అంజయ్య, జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వెన్న చర్ల యాదయ్య గౌడ్, భీమయ్య, ప్రసాద్, కానుగుల పాండు, ఊడుగుండ్ల స్వామి, తదితరులు ఉన్నారు.

## పేద విద్యార్థుల కోసమే ఉచిత సమ్మర్ క్యాంపు



**పాలమూరు మేజర్ న్యూస్:** పేద విద్యార్థులకోసమే ఉచిత సమ్మర్ క్యాంపు ఏర్పాటు చేశామని పి బీ జి ట్రస్ట్ చైర్మన్ ఆర్ రామ్ రెడ్డి అన్నారు. కష్టజీవుల కోసం ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టిన అమరజీవి పి బాల కిష్టయ్య గౌడ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దివిటిపల్లి డబల్ బెడ్ రూమ్ కాలనీలో ఏర్పాటుచేసిన ఉచిత సమ్మర్ క్యాంపు లో బుధవారం ఆయన పాల్గొని ప్రారంభించారు. వేసవి సెలవుల్లో విద్యార్థులు తమ మెదడు పక్క దారి పట్టకుండా పాఠ్యాంశాలతో పాటు విజ్ఞాన అంశాలు నేర్చుకోవడానికి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. విద్యార్థుల సృజనాత్మకతను వెలికి తీసేందుకు క్యాంపు ఉపయోగపడుతుందని, విద్యార్థులను ప్రోత్సహించేందుకు తల్లిదండ్రులు సహకరించాలని సూచించారు. కార్యక్రమంలో సిఐటియు రాష్ట్ర నాయకులు కిల్లె గోపాల్, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కడియాల మోహన్, సిఐటియు జిల్లా కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి, కేవీపీస్ జిల్లా కార్యదర్శి ఎం కురుమయ్య, యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రవికుమార్, వెంకటేష్, టీచర్స్ కథలయ్య, హేమంత్ పాల్గొన్నారు.

విలేకరులు కావలెను
సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో
పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు
మహబూబ్‌నగర్ జిల్లా :
జడ్చర్ల రూరల్, హన్వాడ, కౌకుంట్ల, మూసాపేట, భూత్పూర్
గద్వాల జిల్లా :
గద్వాల ప్రతినిధి, రూరల్, టౌన్, ఉండవెల్లి, కేటిదొడ్డి, గట్టు, రాజోలి, ఇటిక్యాల, ఎర్రవల్లి, వడ్డేపల్లి, మానోపాడు, అయిజ, అలంపూర్
నారాయణపేట జిల్లా : ఊట్కూర్
వనపర్తి జిల్లా : వనపర్తి, రూరల్, పెబ్బేరు, పాన్‌గల్, ఖిల్లఘణపురం
నాగర్‌కర్నూల్ జిల్లా :
బల్మూర్, మన్ననూర్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, పెద్దకొత్తపల్లి, కోడేరు, తాడూరు, తిమ్మాజిపేట
ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757